# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

**ప్రాంతీయ వార్తలు**

**తేది : 18-10-2024** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

**1. భారత్, మలావి దేశాల మధ్య స్నేహపూర్వక, ద్వైపాక్షిక సంబంధాలున్నాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.**

**2. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు.**

**4. విశిష్ట చరిత్ర కలిగిన మూసీ నది కాలుష్యం కాకుండా పునరుజ్జీవం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణా ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.**

**4. రైళ్లలో రిజర్వేషన్లకు ప్రస్తుతం ఉన్న కాలపరిమితిని 120 రోజుల నుండి 60 రోజులకు తగ్గిస్తున్నట్లు రైల్వే బోర్డు పేర్కొంది.**

**5. ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లా గుర్ల గ్రామంలో డయేరియా బాధితులకు అత్యుత్తమ వైద్య సహాయం అందిస్తున్నామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు.**

==========================

భారతదేశం, మలావి మధ్య స్నేహపూర్వక, ద్వైపాక్షిక సంబంధాలున్నాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఆఫ్రికన్ దేశాలలో పర్యటిస్తున్న ఆమె నిన్న సాయంత్రం మలావిలోని లిలాంగ్వేలో జరిగిన ఇండియా-మలావీ బిజినెస్ సమావేశంలో పాల్గొన్నారు... ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ... 1964లో స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే మలావితో దౌత్య సంబంధాలను ఏర్పరచుకున్న దేశాల్లో భారతదేశం ఒకటి అని స్పష్టం చేశారు. భారత్, మలావి దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు చారిత్రాత్మకమైనవని రాష్ట్రపతి పేర్కొంటూ...

వాయిస్.... 39 సెకెన్లు.

--------------------------

ఆంధ్ర ప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. హర్యానా రాష్ట్ర రాజధాని చండీగఢ్ నగరంలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన నిన్న జరిగిన ఎన్.డి.ఎ. కూటమి ముఖ్యమంత్రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .... పెట్టుబడిదారులకు ఆంధ్ర ప్రదేశ్ స్వర్గధామమని ..., పారిశ్రామిక రంగానికి చెందిన అనుభవజ్ఞులతో తమ ప్రభుత్వం నూతన విధానాలను రూపొందించి ... పూర్తి వ్యాపార అనుకూల రాష్ట్రంగా తీర్చిదిద్దిందని తెలిపారు.

వ్యవస్థాపక స్ఫూర్తి ..., వ్యాపారాలను పెంపొందించడమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. పెట్టుబడులు పెట్టడానికి ఇంతకంటే మంచి సమయం లేదని, ఈ అభివృద్ధి ప్రయాణంలో ఆంధ్రప్రదేశ్‌కు పారిశ్రామిక వేత్తలు సహకరించాలని చంద్రబాబు నాయుడు కోరారు.

---------------------------

తెలంగాణాలో విశిష్ట చరిత్ర కలిగిన మూసీ నది కాలుషం కాకుండా పునరుజ్జీవంప చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

హైదరాబాదులో నిన్న ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ... మూసీ నది అభివృద్ధి ప్రాజెక్టు వివరాలు తెలిపారు. నది పరివాహక ప్రాంత ప్రజలకు మంచి జీవితం ఇస్తామని హామీ ఇచ్చారు. మూసీ నది నిర్వాసితులకు రెండు పడక గదుల ఇళ్ళు కేటాయించి .... 25 వేల రూపాయల.మేర నగదు సహాయం అందజేశామని తెలిపారు. చెరువులలో అక్రమంగా నిర్మించుకున్న భవనాలనే హైడ్రా కూల్చి వేసిందని వివరించారు. వర్షం కురిస్తే హైదరాబాదు రహదారులపై వాహనాల రాకపోకలు నిలిచి పోతున్నాయని ...,.ఇటువంటిపరిస్థితుల నివారించడమే ఈ ప్రాజెక్టు ముఖ్యోద్దేశమని రేవంత్ రెడ్డి పేర్కొంటూ ...

..వాయిస్..23 సెకన్లు

---------------------------

వచ్చే నవంబర్ ఒకటవ తేదీ నుండి దేశంలో నూతన రైల్వే రిజర్వేషన్ విధానం అమలులోకి రానున్నది. ఈ నూతన విధానం కింద రైళ్లలో రిజర్వేషన్లకు ప్రస్తుతం ఉన్న కాలపరిమితిని 120 రోజుల నుండి 60 రోజులకు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నట్టు రైల్వే బోర్డు ఒక సర్క్యులర్‌లో పేర్కొంది. అయితే ... అక్టోబర్ 31వ తేదీ వరకు చేసిన అన్ని రిజర్వేషన్లు యధాతధంగా ఉంటాయని స్పష్టం చేసింది. విదేశీ పర్యాటకులకు 365 రోజుల రిజర్వేషన్ పరిమితిలో ఎటువంటి మార్పు ఉండదని రైల్వే అధికారులు తెలిపారు.

---------------------------

తెలంగాణలో ఈనెల 21న జరగనున్న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ – TGPSC గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల నిర్వహణపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి... జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులతో హైదరాబాద్‌లో నిన్న దృశ్య మాధ్యమం ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రూప్ 1 ప్రధాన పరీక్షను ఈనెల 21 నుండి 27 వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఎలాంటి లోపాలకు ఆస్కారం లేకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుందని తెలిపారు. హైదరాబాద్‌తో పాటు మూడు జిల్లాల్లోని 46 కేంద్రాల్లో 31 వేల మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని శాంతికుమారి పోలీసులను ఆదేశించారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లా గుర్ల గ్రామంలో డయేరియా బాధితులకు అత్యుత్తమ వైద్య సహాయం అందిస్తున్నామని రాష్ట్ర చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. డయేరియా కేసులు నమోదు అవుతున్న గుర్ల గ్రామాన్ని మంత్రి నిన్న సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....

నీటి కాలుష్యానికి గల కారణాలను తెలుసుకుంటున్నామని అన్నారు. మరిన్ని వివరాలు ఆకాశవాణి విజయనగరం జిల్లా ప్రతినిధి కె. రామకృష్ణ అందిస్తారు.

..వాయిస్...47 సెకన్లు.

---

తెలుగు సాహిత్యంలో తొలి జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత, కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ వర్ధంతి ఈరోజు. తెలుగు సాహిత్యంలో అజరామరంగా నిలిచిపోయే శ్రీమద్ రామాయణ కల్ప వృక్షం, వేయి పడగలు వంటి అద్భుత రచనలు చేసిన ఆయన 1895 సెప్టెంబర్ 10వ తేదీన ఉమ్మడి కృష్ణా జిల్లా నందమూరులో జన్మించారు. ఎన్నో సాహిత్య ప్రక్రియలను చేపట్టి ఆంధ్ర సాహిత్యానికి విశేష సేవ చేసిన విశ్వనాథ సత్యనారాయణ... 1976 అక్టోబర్ 18వ తేదీన తుదిశ్వాస విడిచారు.

---

తెలంగాణలోని సిరిసిల్ల పట్టణంలో శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ నెల 9వ తేదీన ప్రారంభమైన బ్రహ్మోత్సవాల్లో భాగంగా అత్యంత కీలక ఘట్టమైన రథోత్సవం నిన్న జరిగింది. ఈ ఉత్సవాన్ని చూసేందుకు సుమారు 50వేల మంది హాజరయ్యారని... రాష్ట్రంలోనే ఎత్తైన రథం ఇక్కడి ప్రత్యేకత అని ఆలయ అధికారులు తెలిపారు.

---

ఆంధ్రప్రదేశ్‌లో వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ, మండల, నియోజక వర్గాల ..., జిల్లా స్థాయిలలో ప్రజా సంబంధిత అంశాలపై స్పందించాలని ఆ పార్టీ అధ్యక్షులు వై.ఎస్. జగన్ మోహన రెడ్డి సూచించారు.

గుంటూరు జిల్లా తాడేపల్లి లో నిన్న జరిగిన వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యశాలలో ఆయన మాట్లాడుతూ .... జమిలి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉన్నామని ..., రాష్ట్ర స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కమిటీలు ఎలా ఉన్నాయన్న అంశంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

---

బంగాళాఖాతంలో ఈ నెల 22వ తేదీన మరొక అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ–ఐఎండి వెల్లడించింది. దీని ప్రభావంతో కోనసీమ .., తూర్పు గోదావరి ..., పశ్చిమ గోదావరి ..., ఏలూరు ..., ఎన్.టి.ఆర్., ప్రకాశం ..., నెల్లూరు ..., నంద్యాల ..., అనంతపురం ... సత్యసాయి .... వై.ఎస్.ఆర్. ..,.అన్నమయ్య ..., చిత్తూరు ...., తిరుపతి జిల్లాలలో ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మరికొన్ని జిల్లాలలో తేలికపాటు వర్షాలు కురియవచ్చు.

ఇదిలా ఉండగా ....ఉత్తర కోస్తా ...,.తమిళనాడులలో కేంద్రీకృతమై ఉన్న అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని ..., సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు ఇది విస్తరించి ఉందని హైదరాబాదు వాతావరణ కేంద్రం తెలిపింది. వీటి ప్రభావంతో రానున్న రెండు ..., మూడు రోజుల పాటు తెలంగాణా రాష్ట్రంలో వర్షాలు కొనసాగుతాయని తెలిపింది.

====================